ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం సంస్కరణ విధానాలతో శరవేగంగా ముందుకు సాగుతోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. రక్షణ గణాంక విభాగం ఆర్థిక వ్యవస్థలో సమైక్యతను అమలు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచించారు..
3. వికసిత్ భారత్ కలను సాకారం చేయడంలోనూ, పరిశుభ్రమైన, హరిత, ఆరోగ్యకరమైన భారత్ ను నిర్మించడంలోనూ విద్యార్థులే కీలకస్తంభాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.
4. అట్టడుగు స్థాయి నుంచి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెషనల్స్ మోడ్యూల్ దోహదపడుతుందని కేంద్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.

---------------------------------------

**FUR REV. DAY PM - UPSC**

దేశం సంస్కరణ విధానాలతో శరవేగంగా ముందుకు సాగుతోందని, పరీక్షలు నిర్వహించే సంస్థలు కూడా దేశ అవసరాలకు తగినట్లుగా సంస్కరణలపై దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శతాబ్ది వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన.... పరీక్షను కేవలం ఒక ఈవెంట్‌గా చూడకూడదని, అది యువత భవితకు సంబంధించిన విషయమని అన్నారు. కొన్ని నెలల ఆలస్యం కూడా యువతకు ఇబ్బందులను కలిగిస్తుందని, అందుకే పరీక్షల నిర్వహణ వ్యవస్థ సమయపాలన సూత్రాన్ని పాటించాలని మోదీ సూచించారు.

**Byte - Narendra Modi**

యూపీఎస్సీ వందేళ్ల ప్రయాణంలో తరాలు, ప్రభుత్వాలు, సాంకేతికత, సిలబస్‌లు మారినప్పటికీ ఈ సంస్థపై ఉన్న నమ్మకం మాత్రం చెక్కుచెదరలేదని కొనియాడారు. కేవలం పదవి కోసం కాకుండా ప్రజా సేవ చేయాలనే తపన ఉన్న యువతను ప్రభుత్వ సేవల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నేటి 21వ శతాబ్దపు భారతదేశం సరికొత్త పని సంస్కృతితో ముందుకు సాగుతోందని, దాని మూల సూత్రం 'ప్రో-పీపుల్, ప్రో-యాక్టివ్, గుడ్ గవర్నెన్స్' అని ఆయన తెలిపారు.

**NSD**

-----------------------------

**MURUGAN- SWACHHATA HI SEVA**

కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈరోజు న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ లో 'స్వచ్ఛతా హి సేవా' ప్రచారంలో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యులయ్యారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆలయాలు, సంస్థలు ఇతర బహిరంగ ప్రదేశాలతో సహా వీలైన చోట ప్రతి ఒక్క భారతీయుడూ స్వచ్ఛతా సేవ ద్వారా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. మన దేశాన్ని, సంస్థలను, కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి సామూహిక బాధ్యత అని ఆయన అన్నారు.

అలాగే IIMC ప్రాంగణంలో మొక్క నాటి ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని నిరంతరం సంరక్షించేలా చూసుకోవాలని విద్యార్థులను కోరారు.

**NSD**

-----------------------------

**REV. RAJNATH DEFENCE ACCOUNT**

త్రివిధ దళాల మధ్య ప్రస్తుతం ఏ రకంగానైతే సమన్వయం, సమైక్యతను పాటిస్తున్నారో, అదే స్ఫూర్తిని రక్షణ గణాంక విభాగం, ఆర్థిక వ్యవస్థలో కూడా అమలు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన రక్షణ గణాంక దినోత్సవంలో ఆయన

మాట్లాడుతూ... ఆర్థిక వ్యవస్థలు కూడా అనుసంధానమైతే మొత్తం రక్షణ నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు. రక్షణ మంత్రిత్వ శాఖ మొత్తాన్ని కలిపి ఉంచే అనుసంధానంగా ఈ విభాగం పనిచేస్తుందని, ఇది రక్షణ వ్యవస్థకు వెన్నెముక లాంటిదని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడిటింగ్‌లో ఉత్తమ పద్ధతులను అవలంబించి, వాటిని తమ విధుల్లో అంతర్భాగం చేసుకోవాలని, అలాగే దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ప్రమాణాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని మంత్రి వారిని కోరారు.

**Byte - Rajnath Singh**

**NSD**

------------------------------

**JOSHI - CLEANLINESS DRIVE**

వికసిత్ భారత్ కలను సాకారం చేయడంలోనూ, పరిశుభ్రమైన, హరిత, ఆరోగ్యకరమైన భారత్ ను నిర్మించడంలోనూ విద్యార్థులే కీలకస్తంభాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. దేశవ్యాప్త ఒక రోజు, ఒక గంట, ఒకచోట కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన గార్గి కాలేజీలో శ్రమదాన్, స్వచ్ఛతా అభియాన్ లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వ్యక్తిగత ప్రయత్నాలు సమిష్టి చర్యలకు స్ఫూర్తినిస్తాయని, స్వచ్ఛతను ప్రజల ఉద్యమంగా మారుస్తాయని, విద్యార్థులు కనీసం 30 నిమిషాలు పరిశుభ్రతా కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల్లోనే కాకుండా తమ ఇళ్లలో, బహిరంగ ప్రదేశాలలో కూడా పరిశుభ్రతను పాటించాలని కోరారు.

**NSD**

------------------------------

**BJP - RAHUL**

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన రాజకీయాల కోసం అబద్ధాలు, తప్పుడు సమాచారంపై ఆధారపడుతున్నారని బీజేపీ విమర్శించింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈరోజు మీడియా సమావేశంలో కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ కట్టుకథలు సృష్టించడం, తప్పుడు సమాచారాన్ని

ప్రచారం చేయడాన్ని ఒక అలవాటుగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఈవీఎంలు హ్యాక్ అవుతున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారని, అయితే అది తప్పు అని తర్వాత రుజువైందని మాజీ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**-----------------------------**

**NITI AAYOG-BLOOD DONATION**

క్రమబద్ధమైన, స్వచ్ఛంద రక్తదాన సంస్కృతిని మరింత బలపరిచే లక్ష్యంతో న్యూఢిల్లీలోని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీలో ఈరోజు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం-2026ను నిర్వహించారు. ఈ నీతి ఆయోగ్ ఆరోగ్య విభాగ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశంలో సేకరిస్తున్న రక్తంలో దాదాపు 75 శాతం స్వచ్ఛంద దానాల ద్వారానే లభిస్తోందని అన్నారు.

దేశవ్యాప్త మెగా స్వచ్ఛంద రక్తదాన ప్రచారంలో భాగంగా ఈ జాతీయ దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. సాధారణ స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడం, స్వచ్ఛంద దాతల సంఖ్యను పెంచడం, పౌరులు, సంస్థలు, కమ్యూనిటీల భాగస్వామ్యాన్ని విస్తృతం చేయడం ఈ ప్రచార ప్రధాన ఉద్దేశమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**-----------------------------**

**SPECIAL GRAM SABHA - GANDHI JAYANTI**

గాంధీ జయంతి సందర్భంగా రేపు దేశవ్యాప్తంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తారు. పంచాయతీలను బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, గ్రామీణ భారత్ లో జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఉన్న పరివర్తనాత్మక పాలనా సంస్కరణలు, కార్యక్రమాలపై ఈ సభల్లో చర్చిస్తారు. ఈ ప్రత్యేక గ్రామసభలు పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్ 2026-27, సబ్కీ యోజనా, సబ్కా వికాస్' ప్రారంభానికి కూడా వేదికవుతాయని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రచారం ద్వారా గ్రామ పంచాయతీలు ప్రణాళిక

విధానం ద్వారా 2027-28 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**----------------------------**

**MANDAVIYA-PHYSICAL EDU MODULE**

అట్టడుగు స్థాయి నుంచి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెషనల్స్ మాడ్యూల్ దోహదపడుతుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో NSRS పోర్టల్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన... ఈ కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులను శక్తివంతం చేస్తుందని, కొత్త ఛాంపియన్‌లను తీర్చిదిద్దడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ నిపుణులందరూ ఈ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు.

**NSD**

**----------------------------**

**DAY IMD WEATHER**

కేరళం, మాహేలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, దేశంలోని ఈశాన్య ప్రాంతాలలో కూడా ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు మూడు రోజుల్లో కేరళం, మాహే, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, జమ్ము-కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ పరిస్థితులు రాబోయే 48 గంటల్లో అనుకూలంగా మారే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**----------------------------**

**BISHAL DP-I 01.10.2026**

**FUR REV. DAY PM - UPSC**

**Prime Minister Narendra Modi said that the country is moving rapidly on the Reform Express and the institutions that conduct examinations must also work on reforms that are the need of the country. Addressing the Centenary Celebrations of the Union Public Service Commission (UPSC) at Bharat Mandapam in New Delhi today, Mr Modi said, an examination should not be considered just an event as it is related to the future of the youth. Mr Modi noted that a delay of even a few months can create difficulties for the youth, and therefore, the examination system should follow the principle of time certainty.**

**(Byte - Narendra Modi)**

Prime Minister Narendra Modi has said that over the 100-year journey of UPSC, the generations, governments, technology, and syllabi have changed but the trust in this institution remains as unwavering as ever. Mr Modi stressed on the need to bring young people into public services who are drawn not to public office, but to public service. He said, today, 21st-century India is moving forward with a new work culture and its core principle is Pro-People, Pro-Active, Good Governance.

(**Byte - Narendra Modi)**

The Prime Minister said, his Government's mantra is Nagarik Devo Bhava and serving the citizens is paramount. He said, for a Viksit Bharat, the kind of governance the country now needs will be enabled to a great extent by institutions such as the UPSC and the State Public Service Commissions. Mr Modi said, the young people being recruited today will play an important role in building a Viksit Bharat.

(**Byte - Narendra Modi)**

**ANUPAM/DIPENDRA/1225HRS**

**BISHAL DP-I 01.10.2026**

**REV. RAJNATH DEFENCE ACCOUNT**

Defence Minister Rajnath Singh has said that the same spirit of synergy and integration currently being emphasized among the three armed forces needs to be implemented within the financial framework of the Defence Accounts Department as well. Addressing the Defence Accounts Day in New Delhi today, he said, if the financial systems are also integrated, the entire defence management will become even more

efficient. He said that this depoartment serves as a common thread connecting the entire Ministry of Defence and is the backbone of the defence system. The Minister urged them to adopt and internalize the best practices in quality auditing at both the national and international levels and keep pace with evolving standards across the country and the world.

**(Byte - Rajnath Singh)**

Mr. Singh stated that, during the last financial year, expenditure booking stood at approximately 100 percent. He said, this achievement marks a significant milestone and is a testament to the concerted efforts of Defence Accounts Department and the three Services. The Minister added that this achievement reflects their unwavering commitment, dedication, hard work, and efficiency in ensuring the effective utilisation of resources.

**AMAN/1325 HRS**

**SANJIO EP-I 01.10.2026**
**JOSHI - CLEANLINESS DRIVE**

Union Education Minister Pralhad Joshi today said that students are the key pillars in translating the Vision of Viksit Bharat into action and building a clean, green and healthy India, through responsible citizenship and active participation. The Minister said this while interacting with students while leading the Shramdaan and Cleanliness Drive at Gargi College, Delhi University, under the nationwide 'Ek Din, Ek Ghanta, Ek Saath' initiative. On the occasion, Mr Joshi urged the students to contribute at least 30 minutes to cleanliness-oriented activities, reiterating that individual efforts could inspire collective action and transform Swachhata into a people's movement. He also encouraged them to maintain cleanliness not only in educational institutions but also in their homes and public spaces.

Mr Joshi further highlighted the importance of physical fitness and outdoor activities and encouraged students to participate in sports and spend time on playgrounds while maintaining a healthy balance with screen-based activities.

Vice Chancellor, University of Delhi, Professor Yogesh Singh, faculty members of the College and senior officials of the Ministry werte also present on the occasion.

**<><>SAMARTH/BHANU/1627**

**SANJIO EP-I 01.10.2026**

**SPECIAL GRAM SABHA - GANDHI JAYANTI**

Special Gram Sabhas will convene across the country on the occasion of Gandhi Jayanti tomorrow. They will deliberate on transformative governance reforms and initiatives aimed at strengthening Panchayats, improving public services, and enhancing the quality of life in rural India. Rural Development Ministry said that these special Gram Sabhas will also mark the launch of the People's Plan Campaign (PPC) 2026-27, Sabki Yojana, Sabka Vikas. The Minister said, under the campaign Gram Panchayats will prepare their Gram Panchayat Development Plans for Financial Year 2027-28 through participatory and evidence-based planning.

The People's Plan Campaign has been implemented across States and Union Territories since 2018, enabling Panchayats to prepare holistic, inclusive and participatory development plans. More than two lakh 55 thousand Gram Panchayats prepare and upload their plans on eGramSwaraj. The Gram Sabha discussions will bring together citizens and local representatives to review the benefits and implementation of key Government schemes and initiatives, identify local needs and gaps and deliberate on priorities for the development of their villages.

**DIPENDRA/1711**

**SANJIO EP-I 01.10.2026**

**MURUGAN- SWACHHATA HI SEVA**

Union Minister of State for Information and Broadcasting, Dr. L. Murugan, , today participated in a series of activities organized under the 'Swachhata Hi Seva' campaign at the Indian Institute of Mass Communication (IIMC), New Delhi. Addressing students, officers and staff, he said people across the country have become a part of this movement. He said every Indian should contribute through Swachhata Seva wherever possible, including at Anganwadi centers, temples, institutions and other public places. He added that it is our collective responsibility to keep our country, institutions and offices clean.

The Minister also took part in the 'Ek Ped Maa Ke Naam' initiative by planting a sapling on the IIMC campus. He encouraged the students to not only plant trees but also to ensure their continued care and maintenance.

During the visit, Minister also inspected newly constructed classrooms and other academic and infrastructure facilities, including the teaching block, hostel under construction and the renovated library.and The Minister also appreciated the several initiatives being undertaken by IIMC.

**<><>ANURAG/AMAN/1709**

**SANJIO EP-I**
**01-10-2026**
**MANDAVIYA-PHYSICAL EDU MODULE**

Union Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya launched the 'Physical Education Professionals Module' on the National Sports Repository System (NSRS) portal in New Delhi today to nurture sporting talents at the grassroots level. In a social media post, Dr Mandaviya said that the initiative will empower Physical Education teachers and help in shaping new champions. He urged all physical education professionals to register on this portal. On the occasion, the Minister called for the creation of a comprehensive, nationwide repository of Physical Education teachers within a time-bound framework to strengthen scientific talent identification and systematic development at the grassroots level.

**<<<>>> PRIYA/1615**

**BISHAL DP-I 01.10.2026**
**BJP - RAHUL**

BJP today hit out at Congress leader Rahul Gandhi saying that he relies on lies and misinformation to conduct his politics. Addressing a press conference at the party headquarters in New Delhi, Kerala BJP State President Rajeev Chandrasekhar accused that Mr Gandhi has a pattern of creating stories and spreading misinformation. The former Union Minister said, Rahul Gandhi claimed that EVMs are hacked but later it proved to be wrong. Mr Chandrasekhar said, Rahul Gandhi opposes SIR process, but the sitting Home Minister of the Keralam government has acknowledged that the SIR was reasonable for removing bogus voters. Mr Chandrasekhar said, Mr Gandhi's own party and Minister in Keralam believes that SIR is a democratic practice.

**(BYTE - RAJEEV CHANDRASEKHAR)**

**<><>ARZOO/ANUPAM/1351**

**BISHAL DP-I 01.10.2026**

**DAY IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for heavy rainfall over Kerala and Mahe today. Similar weather conditions are also likely to prevail over Arunachal Pradesh, Coastal Karnataka, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and North Eastern Parts of the country during the day. IMD has also forecast thunderstorm accompanied with lightning and gusty winds over Kerala, Mahe, Lakshadweep,Tamil Nadu, Puducherry and Karaikal during the next two to three days.

Meanwhile, the Weather Department has said that the conditions of line of withdrawal of Southwest Monsoon are likely to become favourable from parts of Punjab, Haryana, Rajasthan, Uttar Pradesh, Gujarat, Madhya Pradesh, Jammu and Kashmir, Himachal Pradesh, Uttarakhand, Bihar, Jharkhand, Chhattisgarh, and Maharashtra during next 48 hours.

**<><>SAUMYA/1336 HRS**